# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 04 జూన్, 2024 | పేజీలు :3


## మందు బాబులకు షాక్... నేడు మద్యం దుకాణాలు బంద్..




**ప్రజాపక్షం/నందికొండ:** మందు బాబులకు షాక్ జూన్ 4 న రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ లోక్ సభ ఎన్నికల లెక్కింపు జరుగుతున్న నేపథ్యంలో నందికొండ మిన్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వైన్ షాపులు మూసివేయనున్నారు. మంగళవారం ఈ మద్యం దుకాణాలను ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఎన్నికల ఫలితాల లెక్కిస్తున్న సమయంలో ఆ తర్వాత ఎటువంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# పార్లమెంటు కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



తరువాయి2లో


**ప్రజాపక్షం/నల్లగొండ:** నల్లగొండ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఘట్టం మే 13న ముగిసింది. పార్లమెంటు ఎన్నికలలో 22 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.నియోజకవర్గ వ్యాప్తంగా 74.02 శాతం ఓటు నమోదు కావడం జరిగింది. పోలింగ్ అయిన ఓట్ల లెక్కింపు జూన్ 4న ఉండటంతో ఓట్ల లెక్కింపుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నల్లగొండ పట్టణ పరిధిలోని అనిశెట్టి దుప్పలపల్లి సివిల్ సప్లయ్ గోదాంలో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలైన ఈవిఎం బాక్స్‌లను భద్రపరిచారు. ఇదే గోదాంలో ఓట్ల లెక్కింపు కూడా ఏర్పాట్లను చేశారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేసారి ఏడు హాల్స్ లో కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఒక్కో హాల్ లో 14 చొప్పున 14 15 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేయనున్నారు.అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ సపరేట్‌గా చేయనున్నారు. అయితే కౌంటింగ్ నిర్వహణకు 2200 మంది సిబ్బంది పాల్గొనున్నారు.

**నియోజకవర్గాలవారిగా పోలైన ఓట్లు..**

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలో 74.02 శాతం ఓటింగ్ నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 121303 పురుష ఓటర్లు, 128052 మహిళా ఓటర్లు, 56 ఇతర ఓటర్లు, మొత్తం 249411 మంది ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికల్లో 92203 పురుష ఓటర్లు , 95328 మహిళ ఓటర్లు, 34 ఇతర ఓటర్లు, మొత్తం 187565 ఓట్లు పోలయ్యాయిని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 74.02 ఓటింగ్ శాతం నమోదైంది.

*** దేవరకొండ లో 70.60 శాతం పోలింగ్ నమోదు**

దేవరకొండ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 131838 పురుష ఓటర్లు,130624 మహిళా ఓటర్లు,18 మంది ఇతర ఓటర్లు , మొత్తం 262480 ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికలలో 94896 పురుష ఓటర్లు, 90405 మహిళ ఓటర్లు, ఇతరులు 9 మంది మొత్తం 185310 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు , ఈ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 70.60 శాతం పోలింగ్ నమోదయ్యింది .

*** నాగార్జునసాగర్ లో 74.50 శాతం**

నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 115852 పురుష ఓటర్లు, 120611 మహిళా ఓటర్లు,21 ఇతర ఓటర్లు, మొత్తం 236484 ఓటర్లు ఉండగా, 87949 పురుష ఓటర్లు, 88231 మహిళా ఓటర్లు ,10 మంది ఇతర ఓటర్లు,మొత్తం 176190 ఓటర్లు ఓట్లు వేశారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల్లో 74.50 శాతం ఓట్లు పోలయ్యాయి..

* మిర్యాలగూడ లో 73.34 పోలింగ్ శాతం నమోదు

మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 115773 పురుష ఓటర్లు, 120544 మహిళా ఓటర్లు,26 మంది ఇతర ఓటర్లు, మొత్తం 236343 ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికలలో 85811 పురుష ఓటర్లు, 87513 మహిళా ఓటర్లు,10 మంది ఇతర ఓటర్లు, మొత్తం 173334 ఓటర్లు ఓటు వేశారని, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 73.34 పోలింగ్ శాతం నమోదు.

*** హుజూర్ నగర్ నియోజకవంర్గలో 76.34 శాతం**

హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 121956 పురుష ఓటర్లు, 129471 మహిళ ఓటర్లు,17 మంది ఇతర ఓటర్లు, మొత్తం 251444 ఓటర్లు ఉండగా ,పార్లమెంటు ఎన్నికలలో 94065 పురుష ఓటర్లు, 97871 మహిళా ఓటర్లు, 9 మంది ఇతర ఓటర్లు మొత్తం 191945 ఓటర్లు ఓటు వేశారు.ఈ నియోజకవర్గం

# ఎసిబికి పట్టుబడిన సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్



**ప్రజాపక్షం/ సూర్యాపేట ప్రతినిధి:** అవినీతి, అక్రమాలకు అడ్డగా మారిన సూర్యాపేట జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాయంలో సోమవారం ఎసిబి అధికారులు జిల్లా కేంద్రానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డాక్యూమెంటర్ రైటర్లను అడ్డం పెట్టుకోని సబ్ రిజిస్ట్రార్ బాణోతు సురేందర్ నాయక్ బేరసారాలు ఆడుతున్నట్లు గుర్తించారు. వారి నుండి రూ. 99,200లు స్వాదీనం చేసుకోని సబ్ రిజిస్ట్రార్‌తో పాటు మద్యవర్తులైన డాక్యూమెంటర్ రైటర్లు కల్లూరి శ్రీనివాస్, తంగేళ్ళ వెంకట్ రెడ్డిని అరెస్టు చేశారు. నల్లగొండ ఎసిబి డిఎస్‌పి జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని తనకున్న 1080 గజాల స్థలాన్ని మేకల వెంకటేశ్వర్లు తన కుమార్తే మానస పేరున గిఫ్ట్ డీడ్‌గా, మరో 160 మేడిపల్లి రవి రాజు పేరున సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించేందుకు డాక్యూమెంటర్స్ కల్లూరి శ్రీనివాస్, తంగేళ్ళ వెంకట్ రెడ్డిలను సంప్రదించారు. వీరి ద్వారా సబ్ రిజిస్ట్రార్ బాణోతు సురేందర్ నాయక్‌ను కలవగా పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశారు. నాలుగు నెలల పాటు తన చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరిగిన ఫలితం లేకపోవడంతో చివరకు గజానికి రూ. 100 చొప్పున ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. తనను సబ్ రిజిస్ట్రార్ ఇబ్బందులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేయడంతో ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎసిబి డిజి సివి ఆనంద్ ఆదేశాలతో డిప్యూటి డైరెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా దీనిపై సమగ్ర విచారణ జరుపుతున్నామని తెలిపారు. సోమవారం బాధితుడు వెంకటేశ్వర్లు డాక్యూమెంటర్ రైటర్లకు డబ్బులు అందజేయగా అవి సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్ ఇచ్చేందుకు ప్రయత్నించగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుండి రూ. 99,200 స్వాధీనం చేసుకోని కార్యాలయంలో తనిఖీలు చేసి వారిని అదుపులో తీసుకోని లోతుగా విచారణ జరిపారు. అనంతరం వారిపై కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్, ఏ2గా కల్లూరి శ్రీనివాస్, ఏ3గా తంగేళ్ళ వెంకట్ రెడ్డి చేర్చారు. అనంతరం నాంపల్లి ఎసిబి కోర్టులో హాజరు పర్చేందుకు తరలించారు. సబ్ రిజిస్ట్రార్ సురేందర్ నాయక్‌పై 2007లో రంగారెడ్డి జిల్లా పరిగి, 2018లో మల్కాజ్‌గిలో సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసిన సమయంలో రెండు సార్లు ఎసిబికి ట్రాప్ అయినట్లు తెలిపారు. గతంలో పట్టుబడడంతో ఆయన నేరుగా డబ్బులు తీసుకోకుండా ప్రైవేట్ ఏజెంట్ల ద్వారా బేరసారాలు ఆడి అవినీతికి పాల్పడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైన ప్రజల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని కోరారు.

### రాండమైజేషన్ ప్రక్రియల ద్వారా

# కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, ఎండి.ఎజ్తబా హుస్సేన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే సమక్షంలో రేపు 4వ తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవిఎం, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బందిని రాండమైజేషన్ ప్రక్రియల ద్వారా కేటాయించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.జగన్మోహన్ ప్రసాద్ ఉన్నారు.



## పార్లమెంటు కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో 76.34 పోలింగ్ శాతం నమోదు కావడం జరిగింది.

* కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 75.21 శాతం

కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 11 9172 పురుష ఓటర్లు, 125997 మహిళా ఓటర్లు , 18 మంది ఇతర ఓటర్లు, మొత్తం 245187 ఓటర్లు ఉండగా, పార్లమెంట్ ఎన్నికలలో 90604 పురుష ఓటర్లు, 93801 మహిళ ఓటర్లు, 10 మంది ఇతర ఓటర్లు, మొత్తం 184415 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు , ఈ నియోజకవర్గ పరిధిలో 75.21 శాతం ఓట్లు పోలయ్యాయి.

**సూర్యాపేటలో 73.07 శాతం**

సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 118949 పురుష ఓటర్లు, 125154 మహిళా ఓటర్లు,13 మంది ఇతర ఓటర్లు, మొత్తం 244116 ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికలలో 88069 పురుష ఓటర్లు, 90301 మహిళ ఓటర్లు, 8 మంది ఇతర ఓటర్లు కలుపుకొని మొత్తం 178378 మంది ఓటర్లు ఓటు వేయగా , నియోజకవర్గం పరిధిలో 73.07 శాతం ఓట్లు పోలయ్యాయి.

## ముగిసిన హాకీ శిక్షణా శిబిరం

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచిత హాకీ శిక్షణా శిబిరం సోమవారం ముగిసింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 70 మంది క్రీడాకారులు ఈ శిక్షణలో పాల్గొని మెలుకువలు నేర్చుకున్నారు. క్రీడాకారులకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకరి ధనమ్మయాదగిరి, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము, గ్రామ ప్రముఖులు కొండ పరమేష్, మర్రి కల్పన, జన్నపాల కిషన్, కొయ్యాడి సత్యనారాయణ, సాగర్ల వెంకటేష్, ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా నల్లగొండ పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌సి రమావత్ రవీంద్ర కుమార్, ఎంఎల్‌సి కోటి రెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, కంచర్ల కృష్ణారెడ్డి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, తిప్పన విజయ సింహా రెడ్డి, రామచందర్ నాయక్, పల్లె రవికుమార్,మందడి సైదిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉద్యమకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీ లోని 11వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. 11వ వార్డులో మిషన్ భగీరథ తాగునీటి సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు నెలకొన్నాయని అవార్డు కౌన్సిలర్ వర్ర వెంకట రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యను పరిష్కరించేందుకు స్పందించిన చైర్పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి సిబ్బందితో కలిసి 11వ వార్డు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను గుర్తించారు. వెంటనే సిబ్బందితో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించి మిషన్ భగీరథ పైప్ లైన్లను పరిశీలించి వాటికి మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్యను తక్షణ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## శాసన మండలి ఉపఎన్నిక కౌంటింగ్ లో షిఫ్ట్ ల వారీగా విధులు



**ప్రజాపక్షం/నల్లగొండ:** శాసన మండలి ఉపఎన్నిక కౌంటింగ్ లో షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించే సిబ్బంది మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు సహనంతో అప్రమత్తంగా పని చేయాలని గంట ముందే కౌంటింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలి రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో నల్లగొండ, వరంగల్,ఖమ్మం శాసనమండలి ఉప ఎన్నిక లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌంటింగ్‌కు హాజరయ్యే సిబ్బందికి సెల్ ఫోన్ లకు అనుమతి లేదు, బయట నుండి ఎటువంటి వస్తువులను తీసుకురావద్దన్నారు. ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కావడంతో ఫలితం రావడానికి సమయం పడుతున్నందున మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తతతో సహనంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజన్, డి ఆర్ డి ఎ పి డి నాగిరెడ్డి, శిక్షణా కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, ట్రైనర్ బాలు లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంత రెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలితహాతీరాంనాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్లు బైరం బుచ్చయ్య, ధనావత్ చిట్టిబాబునాయక్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్అలీ, నాయకులు పెండ్యాల పద్మ, వెలిశెట్టి రామకృష్ణ, కట్టా మల్లేష్‌గౌడ్, ఇలియాస్, జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎండి.షోయబ్, ఖాజా, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో ఇండ్లలోకి నీరు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గుమ్మడవెల్లి గ్రామం, గౌరికుంట తండా లోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇండ్లలోకి భారీ గా వర్షం నీరు వచ్చి చేరడం, కరెంటు లేకపోవడంతో అర్ధరాత్రి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గుమ్మడవెల్లి గ్రామంలోని తోటమడుగు, బొడ్రాయి, పిల్లకొట్టం బజార్లు, ఆంజనేయస్వామి దేవాలయ కాలని, పురాతన శివాలయం కాలని ఏరియాలలో డ్రైనేజిలు లేకపోవడం వలన అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఇండ్లలోకి నీరు భారీగా వచ్చి చేరడంతో రాత్రంతా ప్రజలు నిద్రపోకుండా, కరెంటు లేక ఇండ్లలోకి పాములు రావడంతో తీవ్ర భయాందోళన చెందారు. వానాకాలం సమీపిస్తుండడంతో మునుముందు కురిసే వర్షాలతో తాము ఇండ్లలో ఉండే పరిస్థితి ఉండదని గుమ్మడవెల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజిలను ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. సోమవారం తెల్లవారుజామున జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి గౌరికుంటతండాకు వెళ్ళి నీట మునిగిన ఇండ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించారు.

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత



**ప్రజాపక్షం /నల్లగొండ :** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అనిశెట్టి దుప్పలపల్లి గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 630 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి చందనా దీప్తి అన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతులు లేకుండా సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు,కౌంటింగ్ ఏజెంట్లు,మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పలువురు నాయకులు



**ప్రజాపక్షం/ మునుగోడు:** బిసి సంక్షేమ సంఘం విద్యార్థి నాయకుడు ఆనగంటి కృష్ణ కొడుకు కూతుర్ల పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమం మండలంలోని పలివెల గ్రామంలో సోమవారం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ తో పాటు మునుగోడు మండల జర్నలిస్టులు వివిధ పార్టీల మండల నాయకులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, గోపీనాథ్,ఈదులకంటి కైలాస్, పోగుల ప్రకాష్, బుడిగ అశోక్, పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జున యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## తొలకరి పలకరించడంతో సాగుకు సిద్ధమైన రైతన్న



**ప్రజాపక్షం/గుండాల:** ఆదివారం రాత్రి గుండాల మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి రైతన్న సాగుకు సిద్ధమయ్యాడు. తొలకరి ముందే పలకరించడంతో రైతన్న వారి పొలాలలను దున్ని విత్తనాలు విత్తడానికి సిద్ధం చేస్తున్నారు. గుండాల మండలంలోన అన్ని గ్రామాల లోని రైతులు వారి యొక్క పొలాలను దున్ని సిద్ధంగా పెట్టుకున్నారు. ఈ సారి మంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పడంతో రైతన్న ఎక్కువ సాగుకు ముందుకు వస్తున్నారు. మండల వ్యాప్తంగా పత్తిని రైతులు సాగుచేస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులు నాణ్యమైన పత్తి విత్తనాలను రైతులకు అందే విధంగా చర్యలు తీసుకొని నకిలి విత్తనాలు విక్రయించే దళారులను అరికట్టి రైతన్నను ఆదుకోవాలని కోరారు.

## యువత క్రీడల్లో రాణించాలి...ఎంఎల్ఏ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** యువత క్రీడల్లో రాణించాలని క్రీడల వలన సమాజంలో గౌరవం శారీరక ధృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని డిపిఎల్ సిజన్ 3 జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి, ద్వితియ బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వాహకులు ఎంఎల్ఏ బాలునాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జెడ్పిటిసి అరుణ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ వెంకటేష్‌గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, సుజిత్, నాయకులు ఉమేర్, సాగర్, భీమా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండలానికి అంబులెన్స్ కేటాయించాలి...సిపిఐ



**ప్రజాపక్షం/డిండి:** డిండి పిహెచ్‌సికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డిండి మండల కేంద్రం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉండడంతో ప్రమాదాలు జరగడం సర్వసాధారణమైన నేపథ్యంలో అంబులెన్స్ లేక ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించి సరైన సమయానికి క్షతగాత్రులను ఆసుపత్రికి చేరుకొక మార్గమధ్యలోనే ప్రాణాలు కొల్పోతున్న తరుణంలో ప్రభుత్వం, అధికారులు స్పందించి డిండి పిహెచ్‌సికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

## సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకు సమర్పించినట్లు జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సహకార చట్టం 1964 ప్రకారం కాల పరిమితి పూర్తి అయిన సంఘాలకు లెబర్ కాంట్రాక్ట్ సహకార సంఘాలు 9, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు 126, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం 1, కల్లుగీత కార్మిక సంఘాలు 5 ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పెంపినట్లు తెలిపారు.

## బాధితులకు అండగా నిలవాలి



**ప్రజాపక్షం/ సూర్యాపేట టౌన్:** శాంతి భద్రత పరిరక్షణలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పోలీసులు బాధితులకు అండగా నిలవాలని ఎస్పి రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఐదు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయా ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని సూచించారు.

## నూతన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రారంభం



**ప్రజాపక్షం/రామన్నపేట:** మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డులోని నూతన భవనంలోకి జిల్లా సహకార బ్యాంకును సోమవారం మార్చడం జరిగింది. నూతన బ్యాంకును బ్యాంక్ మేనేజర్ ఉప్పల రవీందర్‌కుమార్ ప్రారంభించి కార్యాలయంలో పూజను నిర్వహించి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి జంగారెడ్డి, ఎఫ్ఏ సాంబయ్య, బ్యాంక్ సిబ్బంది రాగిణి, శిరీష, భవాని, రజిత, అడ్వైజర్స్ కన్నె కంటి వెంకటేశ్వరచారి, ఏటెల్లి శ్రీనివాస్, నాగరాజు, లింగారావు, రాఘవాచారి, అటెండర్ హనుమంతు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎగ్సిట్ పోల్స్ చూస్తుంటే గుజరాత్ మోడల్ ఎగ్జిట్ పోల్స్ అనిపిస్తుంది

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఎగ్సిట్ పోల్స్ చూస్తుంటే గుజరాత్ మోడల్ ఎగ్జిట్ పోల్స్ అనిపిస్తున్నాయని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి దీప్తి హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పోలింగ్ శాతం నమోదు చేసినందుకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారతదేశంలో షేర్ మార్కెట్ కి సంబంధించిన బ్రోకర్లంతా గుజరాత్ లోని ఉంటారని, ఎగ్జిట్ పోల్స్ గూడ షేర్ మార్కెట్‌ను తలపిస్తుందన్నారు.కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వానం పలికిన 25 పేజీల ఉత్తరాన్ని రాసి పంపడం ఆయన బలహీనతలకు నిదర్శనం అన్నారు. భువనగిరి ఎంపీగా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని, ప్రజల ఆశీర్వాదం తనకు ఉందన్నారు.



ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బిజెపికి సహకరించింది, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బీఆర్ఎస్‌కు సహకరించింది ఇది వాస్తవం కాదా..? అని అన్నారు. ఈ సమావేశంలో పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, అతహర్ తదితరులు పాల్గొన్నారు.

## రాచ కాల్వ పనులను పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వడపర్తి కత్వ నుండి భువనగిరి పెద్ద చెరువులోకి నీళ్ల పోయే రాచ కాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలోని రాచ కాల్వ పనులను సిపిఎం నాయకత్వం, రైతులతో కలిసి పరిశీలించారు. కాల్వ పనులు వర్షాకాలం నెత్తిమీదికి కొచ్చిన ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్‌ను ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కాల్వలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాల్వ పనులు పూర్తి కావడానికి యుద్ధ ప్రాతిపదికన నిధులు తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు.



ఈవారం లోపు పనులు చేపట్టకపోతే రైతులను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, నాయకులు బండి శ్రీను, రైతులు అంజిరెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు ఎమ్మార్పీ దరకే అమ్మాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** విత్తనాలను తప్పకుండా ఎమ్మార్పీ ధర మేరకే అమ్మాలని అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏడిఏ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం ఆలేరు మండల కేంద్రంలో గ్రోమోర్ లక్ష్మీ నరసింహ బజ్జూరి విశ్వనాథ ఫ్యూచర్ క్రాఫ్ కేర్ సెంటర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొలనుపాక గ్రామంలోని రాజరాజేశ్వర ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం విత్తనాల ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు కావలసిన విత్తనాలు అన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రసీదు



తప్పకుండా తీసుకోవాలన్నారు. విత్తనాల ప్యాకెట్లను బిల్లు రసీదులను పంట కాలం పూర్తయ్య వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాకేష్, వేణు, శివకుమార్, నిర్వాహకులు శ్రీనివాస్, జలంధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** నెల రోజులుగా పైగా పోచంపల్లిలో ఆధార్ సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఫోన్ నెంబర్ రిజిస్ట్రేషన్ నుంచి మొదలుకొని ప్రభుత్వ పథకాల వరకు చిన్న పిల్లల నుంచి మొదలుకొని పెద్దవాళ్ల వరకు ప్రతి విషయంలో ఆధార్ కార్డు జీవితంలో ఒక భాగమై తప్పనిసరి కావడంతో ఎప్పటికప్పుడు ప్రజలు తమ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న గ్యారెంటీ స్కీమ్‌లకు ఆధార్ కార్డు కీలకం. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంలో ఆధార్ లేకపోతే బస్ చార్జీలు తప్పవు. అందుకే ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవడానికి మీసేవ సెంటర్లకు క్యూ కడుతున్నారు. మీసేవ యజమానులు సిస్టం చెడిపో




యిందని, అధికారులు పునరుద్ధరిస్తే కానీ నెల రోజుల వరకు ఆధార్ సేవలను తిరిగి ప్రారంభించలేమని తెగేసి చెబుతున్నారు. త్వరలో విద్యాసంస్థలు పునః ప్రారంభమవుతాయి. కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి టెక్నికల్ సమస్యను పరిష్కరించి పట్టణ కేంద్రంలో ఆధార్ సేవలను పునః ప్రారంభించాలని కోరుతున్నారు.

## భువనగిరిలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** మాజి సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం భువనగిరి శివారులో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునిత రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి బంగారు తెలంగాణ దిశగా పనిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు రేవంత్‌రెడ్డి మాయ మాటలు విని మోసపోకుండా మళ్లి కేసిఆర్ ఆద్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడల అమరేందర్, కొలుపుల అమరేందర్, నల్లమాస రమేష్, కొనపురి కవిత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిశంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, నాయకులు పుట్ట వీరేష్, బీరు మల్లయ్య, ఆంజనేయులు, పెంట నర్సింహ, చింతల కిష్టయ్య, కేశవపట్నం రమేష్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాష్, పెంట నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవమ్మ దేవాలయంలో చోరీ

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండలంలోని నారాయణ గూడ, నాగులపాడు గ్రామ పంచాయతీల సమీపంలోని మూసినది ఒడ్డున ఉన్న శ్రీ గంగదేవమ్మ దేవాలయంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు చొరబడ్డారు. దేవాలయం గేట్లకు ఉన్న తాళాలను పగుల కొట్టి గుడిలోని గంటలు, హుండీలో ఉన్న డబ్బులు సుమారు రూ. 10వేలను ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వహకులు చెబుతున్నారు. దేవాలయంలో ఉన్న వస్తువులను పలుమార్లు దొంగలు ఎత్తుకెళ్లారని యాదవులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయంలో చోరీకి పాల్పడిన వారిని పోలీసులు పట్టుకోని చర్యలు తీసుకోవాలని యాదవులు కోరారు.

## పిల్లలకు సరైన పోషకాహారం అందించాలి



**ప్రజాపక్షం/రామన్నపేట:** పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీడీపీవో శాగంటి శైలజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వేసవి సెలవులు ముగించుకోని విధుల్లో చేరిన అంగన్‌వాడి టీచర్లు, పిల్లలకు సరైన పోషకాహారం అందించాలన్నారు. అంగన్‌వాడి సెంటర్లకు సప్లయ్ చేసిన గ్రోత్ మిషన్స్‌తో సరైన బరువులు కొలతులు చూసి వారి స్థితిని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ధర్నా



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలో రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం నాయకులు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతులు మాట్లాడుతూ రోడ్డుకు మరమ్మతులు చేపట్టకుండా ఆర్‌అండ్‌బి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. గత మూడు నెలలుగా రోడ్డు గుంతలుగా ఏర్పడి ప్రయాణీకులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు వినతిపత్రాలు అందించినా అధికారులు స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించాలన్నారు. కార్యక్రమంలో పిట్టల శ్రీను, బావండ్లపల్లి సత్యం, మునుకుంట్ల లెనిన్, వెంకన్న, ఆముద ఆంజనేయులు, లెనిన్, వెంకట్‌రెడ్డి, గంజి అశోక్ పాల్గొన్నారు.

## ఆరు మాసాలకే చుక్కెదురు



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చుక్కలు చూపిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. సోమవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గులాబీ జెండా పట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసింది అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రస్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ ఎంపీపీ అనసూయ నాయకులు కొలుపుల హరినాథ్, బింగి రవి, కుండే సంపత్, పత్తి వెంకటేష్, కుతాడి అంజన్, పులా శ్రావణ్, దెయ్యాల సంపత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.